www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
03 జూలై 2023
సంపుటి:1 సంచిక:253

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## వర్షా భావ పరిస్థితులు, గోదావరిలో నీటి లభ్యతపై కేసీఆర్ సమీక్ష

- ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు, తాగు,సాగు నీటి అవసరాలపై చర్చ

2 లో



## రేపటి నుంచి 24 రైళ్లు రద్దు

### 22 ఎంఎటీఎస్ రైళ్లు కూడా.. ఈనెల 9 వరకు

### దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రకటన

**తెలంగాణ స్టేట్ బ్యూరో - విశాల భారతి :**

రైల్వే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల పరిధిలో ట్రాక్ మరమ్మతు పనుల కారణంగా పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటనను విడుదల చేసింది. జూలై 3 నుంచి జూలై 9వ తేదీ వరకు 24 రైళ్లను..అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్లో నడిచే 22 ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రైల్వే పరిధిలోని ట్రాక్ మరమ్మతు పనులను ముమ్మరంగా చేస్తుండటంతో ఆకస్మికంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల పరిధిలో ట్రాక్ మరమ్మతుల పనులు చేపడుతున్నారు. దీనితో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుందనే కారణంతో పలు రైళ్లను రద్దు చేసినట్లు ఈ సందర్భంగా రైల్వే శాఖ ప్రకటించింది. సాధారణ రైళ్లతో పాటు ఈ తేదీల్లో గ్రేటర్ హైదరాబాద్లో వివిధ రూట్లలో నడుస్తున్న 22 ఎంఎంటీఎస్ రైళ్లనూ రద్దు చేశారు. లింగంపల్లి, ఫలక్నుమా, ఉందానగర్, రామచంద్రాపురం మధ్య నడిచే 22 ఎంఎంటీఎస్ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు అధికారికంగా వివరాలను వెల్లడించారు. కావున నగరంలోని ప్రయాణికులు, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 24 సాధారణ రైళ్లను కూడా రద్దు చేశారు.

**రద్దయిన 24 సాధారణ రైళ్ల వివరాలు :**

కాజీపేటడోర్నకల్, విజయవాడడోర్నకల్, భద్రాచలంవిజయవాడ, విజయవాడభద్రాచలం, సికింద్రాబాద్వికారాబాద్, వికారాబాద్కాచిగూడ, సికింద్రాబాద్వరంగల్, వరంగల్హైదరాబాద్, సిర్పూర్ టౌన్కరీంనగర్, కరీంనగర్నిజామాబాద్, కాజీపేటసిర్పూర్ టౌన్, బల్లార్షాకాజీపేట, భద్రాచలంబల్లార్షా, సిర్పూర్ టౌన్భద్రాచలం, కాజీపేటబల్లార్షా, కాచిగూడనిజామాబాద్, నిజామాబాద్నాందేడ్ తదితర రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు. అలాగే వీటితో పాటు కాచిగూడమహబూబ్ నగర్ మధ్య నడిచే ఎక్స్ప్రెస్ రైలు ఉందానగర్ వరకు..నాందేడ్నిజామాబాద్పండర్పూర్ ఎక్స్ప్రెస్ ముత్కేడ్ వరకు మాత్రమే నడుస్తాయని రైల్వేశాఖ అధికారులు పూర్తి వివరాలను తెలిపారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే డయాగ్నస్టిక్స్ హబ్

- ముఖ్యమంత్రి చొరవతో వైద్యరంగంలో తెలంగాణ నెంబర్ వన్
- మహిళల క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా మెమొగ్రఫీ టెస్ట్ లు
- సూర్యాపేట మెడికల్ కాలేజ్ ఆసుపత్రి లో 134 పరీక్షలన్నీ ఫ్రీ
- సకల సదుపాయాలతో భవన నిర్మాణం
- డయాగ్నస్టిక్ హబ్ ను ప్రారంభించిన రాష్ట్ర ద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

5 లో





# బీఆర్ఎస్ బీజేపి ఒక్కటే

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతులకు రూ.4000 పింఛన్

- ఆదివాసీలకు పోడు భూములు పంపిణీ
- కేసీఆర్ రిమోట్ మోడీ చేతిలో
- బీఆర్ఎస్ అంటే బీజేపీ బంధుత్వ పార్టీ..
- మోడీ ఏం చేసినా కేసీఆర్ మద్దతు ఇస్తున్నారు
- ఖమ్మం జనగర్జన సభలో రాహుల్ గాంధీ
- కాంగ్రెస్లోకి పొంగులేటికి స్వాగతం
- పొంగులేటి పులిలా పోరాడుతున్నారని వ్యాఖ్య

**-తెలంగాణ స్టేట్ బ్యూరో - విశాలభారతి :**

సీఎం కేసీఆర్ అన్ని రంగాలను దోచుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంటులో బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్గా పని చేస్తోందని దుయ్యబట్టారు. మోడీ ఏం చేసినా కేసీఆర్ మద్దతు ఇస్తున్నారని, సీఎం రిమోట్.. ప్రధాని చేతుల్లో ఉందని రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జనగర్జన సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నేతలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఏపీలోని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ప్రత్యేక హెలికాప్టర్లో ఖమ్మం చేరుకున్నారు. అక్కడ ఆయన్ను చూసేందుకు కార్యకర్తలు పోటీ పడ్డారు. పోలీసులు వారిని చెదరగొట్టగా.. ఓపేన్ టాప్ కారులో అభిమానులకు అభివాదం చేస్తూ వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం మాట్లాడిన రాహుల్ గాంధీ.. సీఎం కేసీఆర్ వైపు ధనికులు, కాంట్రాక్టర్లు ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ వైపు పేదలు, రైతులు, అన్ని వర్గాలు ఉన్నాయని ధీమ వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 4000 ఫించన్....**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులకు, వితంతులకు రూ.4000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. అలాగే ఆదివాసీలకు పోడు భూములు పంపిణీ చేస్తామని తెలిపారు. భారత్ జోడో యాత్ర తర్వాత తెలంగాణకు రావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

..మిగతా 2 లో



## మహా రాజకీయాల్లో మరో కుదుపు

- మరోసారి మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్
- మూడున్నరేళ్లలో 3 సార్లు ప్రమాణ స్వీకారం
- ముగ్గురు వేరు వేరు ముఖ్యమంత్రుల సమక్షంలో పదవి

5 లో



## నగరంలో కుండపోత వర్షం రోడ్లన్నీ జలమయం

**హైదరాబాద్ - విశాలభారతి :**

హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. కుండపోతగా కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. ఖైరతాబాద్, కోఠి, సుల్తాన్ బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్ బాగ్, లక్డీకాపూల్, సైఫాబాద్, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, ట్యాంక్ బండ్, దిల్సుఖ్నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్నగర్లో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా పడిన వర్షానికి వాహనదారులు తడిసి ముద్దయ్యారు. వర్షం నుంచి తడవకుండా ఉండేందుకు లిబర్టీ వంతెన, మెట్రో వంతెనల కిందకు భారీగా చేరారు.

## ఇచ్చినవాటితో సంతోషపడండి

### బీజేపీలో విబేధాలు లేవు ....- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి - హైదరాబాద్:**

తెలంగాణకు ఇచ్చిన వాటితో సంతోషపడాలని వెటకారమాడారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ప్రధాని మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా ప్రెస్ మీట్ లో మాట్లాడిన ఆయన తెలంగాణకు కేంద్రం ఏమేమిచ్చిందనే విషయంపై ఏకరువు పెట్టారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్ ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనే ప్రశ్నకు ఆయన తెలివిగా సమాధానమిచ్చి తప్పించుకున్నారు. ఏ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినా ఉద్యోగాలు వస్తే సరిపోతుందన్నారు. ఇచ్చినవాటితో సరిపెట్టుకోండని, ఇప్పటి వరకూ ఇచ్చినవన్నీ చెప్పినా ఎవరూ చప్పట్లు కూడా కొట్టడం లేదంటూ వెటకారమాడారు కిషన్ రెడ్డి. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తలకెత్తుకుందని, కేంద్రం మొదలు పెట్టకపోతే, తామే చేపడతామని సీఎం కేసీఆర్ చెప్పారని, అయినా ఇంకా ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి.

**ఇదే కదా సాక్ష్యం..**

తెలంగాణ బీజేపీలో లుకలుకల గురించి కూడా కిషన్ రెడ్డి స్పందించారు. ఓవైపు బండి సంజయ్ ని, మరోవైపు ఈటల రాజేందర్ ని కూర్చోబెట్టుకున్న ఆయన.. తమ మధ్య విభేదాలు లేవనడానికి ఇంతకంటే ఇంకేం సాక్ష్యం కావాలని ప్రశ్నించారు. ప్రధాని కార్యక్రమ వివరాలు చెప్పేందుకు అందరూ కలసే వచ్చాం కదా అన్నారు కిషన్ రెడ్డి. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి మార్పు విషయంపై ఆయన స్పందించలేదు.కాజీపేట అయోధ్యపురం వద్ద రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్ కి, ఈనెల 8న ప్రధాని మోదీ శంకుస్థాపనకు వస్తారని తెలిపారు కిషన్ రెడ్డి. దీనికి సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మోదీకి స్వాగతం పలికేందుకు వరంగల్ ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. శిథిలావస్థకు చేరిన వెయ్యి స్తంభాల గుడి కల్యాణ మండపం పూర్తి స్థాయిలో రిపేర్ చేస్తున్నామన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న 10 జిల్లాలను కలుపుకుని రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన



భూ సేకరణ కోసం రూ.500 కోట్లను కేంద్రం మంజూరు చేసిందన్నారు. యాదాద్రి వరకు MMTS విస్తరణకు రూ. 330 కోట్లతో ప్రణాళికకు ఆమోదం తెలిపామన్నారు కిషన్ రెడ్డి.



## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన చెన్నూరు యూత్ నాయకులు

**పాలకుర్తి విశాలభారతి :** హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో పాలకుర్తి మండలానికి చెందిన 20 మంది యూత్ నాయకులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమెరికా పర్యటనకు త్వరలో వెళ్ళనున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తుగా పుట్టిన రోజు (జులై 04) శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించారు. అదేవిధంగా పాలకుర్తి మండల యూత్ కమిటీ గురించి కొద్దిసేపు మంత్రి తో మాట్లాడి మండల యూత్ అధ్యక్ష పదవి కేటాయింపు పై మండల కేంద్రంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన దొంతమల్ల గణేష్ ని పాలకుర్తి మండల యూత్ అధ్యక్షుడుగా నియమించాలని కోరగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని యూత్ నాయకులు తెలిపారు.



## కాన్వాయ గూడెంకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**పాలకుర్తి విశాలభారతి :**పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం కాన్వాయ గూడెం గ్రామానికి అవసరమైన అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీలు వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.
ఆదివారం ఆ గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు అంతా కలిసి హైదరాబాదులోని మంత్రుల నివాసంలో మంత్రి ఎర్రబెల్లిని కలిశారు. ఈ సందర్భంగా వారు తమ గ్రామానికి అవసరమైన వివిధ అభివృద్ధి పనులపై మంత్రికి వివరించారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి ఆయా పనులను మంజూరు చేస్తున్నట్లు త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు. దీంతో ఆ గ్రామ ప్రజలు అంతా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

| వైకల్యం | క్యాంపు నిర్వహించు రోజు | జులై 2023 |
|---|---|---|
| Orthopedic శారీరక వైకల్యం | ప్రతి మంగళవారం మరియు గురువారం | 04-07-2023<br>11-07-2023<br>18-07-2023<br>20-07-2023<br>25-07-2023 |
| Mental Retardation బుద్ధి మాంద్యం & Mental Illness మానసిక రుగ్మత | మొదటి బుధవారం మరియు గురువారం | 05-07-2023<br>13-07-2023 |
| Visual Impairment కంటి రుగ్మత | రెండవ బుధవారం మరియు గురువారం | 06-07-2023<br>12-07-2023 |
| Hearing Impairment వినికిడి లోపం | మూడవ బుధవారం మరియు గురువారం | 19-07-2023<br>27-07-2023 |

## సదరం శిబిరాల షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు

**నల్లగొండ విశాలభారతి :** దివ్యాంగుల సదరం శిబిరాల తేదీలను జిల్లా అధికారులు విడుదల చేశారు. సదరం ధ్రువీకరణ కావాల్సిన దివ్యాంగులు 3వ తేదీన మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి కాళింధిని ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు (శారీరక వైకల్యం, బుద్ధిమధ్యం, మానసిక రుగ్మత, కంటి రుగ్మత వినికిడి లోపం) ఉన్నవారు వారికి కేటాయించిన తేదీలలో జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన సదరం క్యాంపుకు హాజరుకావాలని అన్నారు. శారీరక వైకల్యం ఉన్నవారికి 04,11,18,20,25 తేదీలలో, బుద్ధిమధ్యం మానసిక రుగ్మతలకి 05,13 తేదీలలో, కంటి రుగ్మత 06,12 తేదీలలో, వినికిడి లోపం ఉన్నవారికి 19, 27 తేదీలలో పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. ధ్రువీకరణ సమయంలో మధ్యవర్తులను నమ్మవద్దని అలాగే అర్హత లేని వారు ధ్రువీకరణ పొందడానికి ప్రయత్నించడం శిక్షార్హమని తెలిపారు.

## మహా రాజకీయాల్లో మరో కుదుపు

- **మరోసారి మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్**
- **మూడున్నరేళ్లలో 3 సార్లు ప్రమాణ స్వీకారం**

**మహారాష్ట్ర విశాలభారతి :**మహా రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజిత్ పవార్.. గత మూడున్నరేళ్లలో మూడు సార్లు డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఈ మూడు సార్లు ముఖ్యమంత్రి పీఠంపై ముగ్గురు వేర్వేరు వ్యక్తులు ఉండటం గమనార్హం. దేవేంద్ర ఫడ్నవీస్, ఉద్ధవ్ ఠాక్రే, ఏక్ నాథ్ షిండేలు సీఎంలుగా ఉన్న సమయంలో అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత 2019 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎన్సీపీలో తొలిసారి తిరుగుబాటు జెండా ఎగురవేసిన అజిత్ పవార్.. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడు ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్.. ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. దీంతో అజిత్ పవార్ సాయంతో ఎన్సీపీలో చీలిక తెచ్చిన బీజేపీ.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**మళ్లీ బీజేపీలోకి...**

అయితే శివసేన పార్టీలోని ఏక్ నాథ్ షిండే తిరుగుబాటుతో మహావికాస్ ఆఘాడీ కూటమి పడిపోయింది. శివసేనలోని దాదాపు 40 మంది ఎమ్మెల్యేలతో తిరుగుబాటు చేసిన ఏక్ నాథ్ షిండే.. బీజేపీతో జట్టు కట్టాడు. దీంతో ముఖ్యమంత్రిగా ఏక్ నాథ్ షిండే.. ఉపముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మహా వికాస్ ఆఘాడీ ప్రతిపక్షంలోకి చేరగా.. మహారాష్ట్ర అసెంబ్లీలో అజిత్ పవార్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. అయితే వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి మహారాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. తాజాగా మరోసారి ఎన్సీపీలో చీలిక తెచ్చిన అజిత్ పవార్.. మరోసారి బీజేపీ పంచన చేరారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని సర్కార్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మరోసారి అజిత్ పవార్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి దక్కింది. దీంతో ముచ్చటగా మూడోసారి ఉప ముఖ్యమంత్రిగా అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేశారు.

# ఏజెన్సీలో ఆదివాసి చట్టాలకు తూట్లు

- భవన నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయంటూ ప్రచారం చేసుకుంటున్న గిరిజనేతరులు
- పట్టణంలో అనుమతి లేని భవన నిర్మాణాలపై సమగ్రవిచారణ చేపట్టాలి
- దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవోకు వినతిపత్రం





**భద్రాచలం విశాలభారతి :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణ ప్రాంతంలోఏజెన్సీ ఆదివాసి చట్టాలకు భంగం వాటిల్లుతుంది. ఎక్కడ చూసినా యదేచ్ఛగా విలాసవంతమైన సౌకర్యాలతో కూడిన భవనాలను నిర్మాణాలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా గిరిజనేతరులు వారికి ఉన్న రాజకీయ పలుకుబడితో ఏజెన్సీ ఆదివాసి చట్టాలను ఉల్లంఘిస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలు నిర్మించుకుంటూ వ్యాపారాలు విద్యాసంస్థలు, లాడ్జీలు లాంటివి వ్యాపార సముదాయాలుగా మార్చుకుంటూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. ఈ మధ్య కాలంలోభద్రాచలం రామాలయంచుట్టుపక్కల ప్రాంతసందులలో బహుళ అంతస్తులనిర్మాణాలు నిర్మించి లాడ్జీలుగా హోటల్లుగా మార్చి రామాలయ పుణ్యక్షేత్ర దర్శనానికి వచ్చే భక్తుల నుండి కార్పొరేట్ స్థాయిలో రేట్లు నిర్ణయించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో ఏజెన్సీ చట్టాలు అయిన 1/70,పీసాచట్టం, వోల్టాచట్టం, ఈ చట్టాలను పూర్తిస్థాయిలో అమలుపరిచి ఏజెన్సీ ఆదివాసీలకు రక్షణ కల్పించే ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రాతినిధ్యం వహిస్తున్న భద్రాచలంలో ఇటువంటి అక్రమ కట్టడాలు ఎలా నిర్మిస్తున్నారు అని దళిత ప్రజా సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తుభద్రాచలంలో ఇటువంటి అక్రమ కట్టడాలపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి ఏజెన్సీ ఆదివాసి చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండ నిర్మించిన అక్రమ కట్టడాలపై , ఏజెన్సీ ఆదివాసిచట్టాలను ఉల్లంఘించిన గిరిజనేతరుల పైప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలనిభద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయము నందు ఈవో వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని అందజేశారుపూర్తిస్థాయిలో ఏజెన్సీ చట్టాలను కాపాడాలని అక్రమ కట్టడాలపై, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో తెలిపారు స్పందించిన భద్రాచలం గ్రామపంచాయతీఈఓఅక్రమ కట్టడాలపై నోటీసులు పంపుతామని గిరిజన చట్టాల ఉల్లంఘనకు పాల్పడే వారిపై ప్రభుత్వ పరమైన చర్యలు ఉంటాయని పట్టణంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జరిగే ఏ సమస్య అయినా, ఆదివాసి చట్టాల ఉల్లంఘనకు పాల్పడే వారిపై గ్రామపంచాయతీ కార్యాలయం నందు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు పెట్టంరాజు ,ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనకం శ్రీమన్నారాయణ ,యువజన సంక్షేమసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింతానాగముత్యం ,ఎస్సీ, బీసీ ,మైనారిటీ, వర్గాల ఐక్యవేదిక ,జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్, పాల్గొన్నారు.



## ఇన్కమ్ టాక్స్ కమిషనర్‌ను కలిసిన గుండాల ఎంపీటీసీ

**భద్రాచలం విశాలభారతి :** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి విచ్చేసిన రెండు తెలుగు రాష్ట్రాల ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానంతరం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తన జిమ్ము సభ్యులు మరియు మిత్ర బృందం తో వెళ్లి కమిషనర్ శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శన భాగ్యం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్, గుగులోతు శోభన్ నాయక్, జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, గాలి రామ్మోహన్రావు, ఓంశాంతి జ్యువెలర్స్ అధినేత, పసగడ రాజేష్, బొరెడ్డి నరేందర్ రెడ్డి, కొండపల్లి నాగేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ఆర్ కెఎస్ ఫౌండేషన్ చేయూత

**నల్గొండ విశాలభారతి :** నల్గొండ నియోజకవర్గంలో వివిధ కారణాల రీత్యా మరణించిన మూడు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 10,000 రూపాయల చొప్పున మూడు కుటుంబాలకు 30,000 (ముప్పై వేల రూపాయలు) ఆర్ కె ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన కంభంపాటి అంజయ్య అనారోగ్య సమస్యతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి కుమారునికి 10,000 .ఆవుల హనుమంత కుటుంభానికి పది వేల రూపాయలు ,దండంపల్లి గ్రామానికి చెందిన మద్దెల పార్వతమ్మ కుటుంభానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.



వర్షా భావ పరిస్థితులు,

## గోదావరిలో నీటి లభ్యతపై కేసీఆర్ సమీక్ష

- **వర్షా భావ పరిస్థితులు, గోదావరిలో నీటి లభ్యతపై కేసీఆర్ సమీక్ష**

**తెలంగాణ స్టేట్ బ్యూరో విశాల భారతి :**వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగు, సాగు నీటి అవసరాలు, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితులపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో గోదావరి పరివాహక ప్రాంతం పరిధిలోని మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు నీటి పారుదల శాఖ ఈఎన్సీలు, చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. సీఎస్ శాంతి కుమారి, ఆర్థిక, విద్యుత్, మిషన్ భగీరథ, జల మండలి అధికారులు కూడా పాల్గొన్నారు. గోదావరి పరిధిలోని ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు, వర్షపాతం, తాగు, సాగు నీటి అవసరాలు తదితరాలపై పూర్తి స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షించారు. వర్షాలు, ఎగువ నుంచి వచ్చే ప్రవాహాలు, పరిస్థితులపై కూడా చర్చించారు. ఆయా జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న నీటి పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకొని తాగు, సాగు నీటి అవసరాలపై నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వర్షాభావ పరిస్థితుల్లో తాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ఇంజినీర్లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

# బీఆర్ఎస్ బీజేపి ఒక్కటే






గాంధీ తెలిపారు. జోడోయాత్రలో పాల్గొన్నందుకు మీకు ధన్యవాదాలని చెప్పారు. దేశాన్ని ఏకం చేసేందుకు జోడోయాత్ర చేశానని వివరించారు. దేశమంతా భారత్ జోడో యాత్రను సమర్థించిందని చెప్పారు. విద్వేషాన్ని తొలగించే ప్రయత్నం చేశానని వెల్లడించారు. ఖమ్మంలో కాంగ్రెస్ నిర్వహించిన జనగర్జన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. మీ మనసుల్లో.. మీ రక్తంలో కాంగ్రెస్ ఉందని.. సభకు వచ్చిన జనాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పీపుల్ మార్చ్ చేసిన భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. భట్టి వేల కి.మీ. పాదయాత్ర చేసి పేదలకు భరోసా ఇచ్చారని చెప్పారు.

**కాంగ్రెస్‌లోకి పొంగులేటిని స్వాగతించిన రాహుల్...**

ఈ క్రమంలోనే పొంగులేటి శ్రీనివాస్రెడ్డికి పార్టీలోకి స్వాగతం పలుకుతున్నానని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. పొంగులేటి పులిలా పోరాడుతున్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఓ స్వప్నంగా ఉండేదని.. పేదలు, రైతులు, అందరికీ ఓ స్వప్నమని వివరించారు. మీరు తలచిందొకటి.. బీఆర్ఎస్ చేసిందొకటని విమర్శించారు. టీఆర్ఎస్.. ఏకంగా తన పార్టీ పేరే మార్చుకుందని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అంటే.. బీజేపీ బంధుత్వ పార్టీ అని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేసీఆర్.. తెలంగాణకు రాజులా భావిస్తుంటారని విమర్శించారు. తెలంగాణ తన జాగీరు అని ముఖ్యమంత్రి భావిస్తున్నారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ పేదలకు ఇచ్చిన భూములను సీఎం లాక్కున్నారని ఆక్షేపించారు. ఈ భూములు కేసీఆర్‌వి కావని.. ఈ భూములు మీవని.. ఈ భూములు మీ హక్కు.. కాంగ్రెస్ మీకు హక్కు ఇచ్చిందని రాహుల్ గాంధీ తెలిపారు. తెలంగాణలో మొదట్లో ముక్కోణ పోటీ అనుకున్నారని.. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ పత్తా లేకుండా పోయిందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పోటీ కాంగ్రెస్‌కు, బీజేపీ బీ టీమ్‌కు మాత్రమేనని అన్నారు. బీజేపీ బీటీమ్‌ను, బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ ఓడిస్తుందని ధీమ వ్యక్తం చేశారు. ‘ఇటీవల విపక్షాల సమావేశం జరిగింది. విపక్షాల భేటీకి బీఆర్ఎస్ వస్తుందా అని అడిగాం. బీఆర్ఎస్ భేటీకి వస్తే మేం హాజరుకాబోమని చెప్పాం. కేసీఆర్ అవినీతికి మోదీ ఆశీస్సులు ఉన్నాయి. కేసీఆర్ సర్కారు స్కామ్‌లన్నీ మోదీకి తెలుసు. స్కామ్‌ల వల్లే బీఆర్ఎస్.. బీజేపీకి బీటీమ్‌గా మారింది’ అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు







## ఉన్నత విద్యా మండలి చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వేముల

**బాల్కొండ విశాలభారతి:** ఇటీవల ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా నియామకమైన ప్రొఫెసర్ లింబాద్రి ఆదివారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మినిస్టర్ క్వార్టర్స్ లోని అధికార నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా ప్రొఫెసర్ లింబాద్రినీ మంత్రి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి కేసిఆర్ లింబాద్రి మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి కాంక్షించారు.



## టౌన్ ప్లానింగ్‌లో అధికారుల అండ

**చోద్యం చూస్తున్న అధికారులు.**

**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి:** నిజామాబాద్ నగరంలో కంఠేశ్వర్ ప్రాంతంలో ఓ వివాదాస్పద స్థలంలో ఓ విద్యాసంస్థ చేపట్టే నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించిన తీరుపై వివాదాస్పదమైంది. సంబంధిత స్థలం ఆరు ఎకరాలు ఉండగా ప్రైవేట్ విద్యా సంస్థ రెండు ఎకరాలకు మాత్రమే మేజర్ మెంట్ చార్జీలు చెల్లించే విధంగా రూపొందించిన ఫైలు వ్యవహారం నగరంలో చర్చనీయాంశంగా మారింది. సంబంధిత భూమిని మొత్తం డెవలప్ మెంట్ కొరకు నలా కన్వర్షన్ కింద వీఎల్ టీ చెల్లించాలి. గ్రామ పంచాయతీ ఎదుట పాలకవర్గం స్ట్రెక్ అలా చెల్లిస్తే కార్పొరేషన్ కు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది. కానీ అవినీతిలో మునిగి తేలుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏకంగా రెండు ఎకరాలకు మాత్రమే బెటర్ మెంట్ చార్జీలతో అనుమతి ఫైల్ ను కదలించడం కలకలం రేపుతుంది. సాధారణంగా డెవలప్ మెంట్ జరిగే భూమికి సంబంధించి మార్కెట్ కమిటీ ధరలకు అనుగుణంగా 14 శాతం చెల్లించాలి. కానీ నామమాత్రం ఫీజుతో ఫైల్ ను ముందుకు కదపడం టౌన్ ప్లానింగ్ అధికారుల చేతిలో ఫైల్ పడితే ఏ విధంగా బల్దియాకే రావాల్సిన సొమ్మును గండికొడుతూ సొంత లాభం చూసుకుంటున్న వ్యవహారం పై అంతా కోడై కూస్తోంది. నిజామాబాద్ నగరంలోని పూలాంగ్ వాగు ప్రక్కన ఉన్న ఓ ప్రైవేట్ స్థలం విషయంలోనూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇదే తీరుగా వ్యవహరించారు. నలా కన్వర్షన్ తీసుకున్న తర్వాత చెల్లించే వీఎల్ టీ చార్జీలు కోటి 90 లక్షలుగా ముందు నిర్ధారించారు. దాని ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి సూచనలు చేశారు. తర్వాత బ్యాక్ విండో ద్వారా వచ్చిన అదే యాజమాన్యానికి మరోసారి పర్మిషన్ కు కేవలం 95వేలు మాత్రమే వసూల్ చేసి అనుమతినివ్వడం గమనార్హం. ఈ విషయంలో దాదాపు మున్సిపల్ కార్పొరేషన్ కోటి రూపాయల ఆధాయాన్ని కోల్పోయింది. నగర నడిబొడ జరిగిన ఈ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారుల విషయం అందరికీ తెలిసినా చర్యలు మాత్రం తీసుకోలేదు. దానితో ఇప్పుడు సంబంధిత ప్రాంతంలో ఏకంగా నిర్మాణ పనులు జరుగుతుండడం విశేషం. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుకు అధికార పార్టీ నాయకుల అండనే ప్రధాన కారణమన్న వాదనలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం అనుమతులు ఇచ్చి బల్దియాకు ఆదాయాన్ని పెంచాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులకు బీఆర్ఎస్ అధికారులు తమ చెప్పు చేతుల్లో ఉంచుకుని కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతూ సొంత ఆదాయాన్ని పెంచుకుంటున్నారన్న విమర్శలున్నాయి. నేరుగా దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు రావడం అన్నది కష్టంగా ఉంది. లీడర్లను పట్టుకుని దరఖాస్తు చేస్తే ప్రభుత్వానికి ప్రధానంగా బల్దియా ఆదాయానికి గండికొట్టయిన సొంత లాభం చూసుకోవడం పరిపాటిగా మారింది. ఒకరిద్దరు బిల్డర్లను లైసెన్స్ డ్ ఇంజనీర్లను మధ్యవర్తిగా పెట్టి ఈ తతంగాన్ని నడుపుతున్నారని ఆరోపణ లున్నాయి. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించిన నిబంధనల ప్రకారం కట్టుకున్న వాణిజ్య, ఇంటి నిర్మాణాలను రూల్ ప్రకారం లేవని, పర్మిషన్ రిజక్ట్ చేయడంతో పాటు అనుమ తులు ఇవ్వడం అటుంచి కూల్చివేస్తారన్న అపవాదు మూటగట్టుకుంది. కొన్ని ఏరియాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు వెళ్లాలంటే ముందుగా లీడర్ల పర్మిషన్ ఉండాలన్న పరిస్థితి నెలకొంది. కంఠేశ్వర్ లో కొత్తగా టౌన్ ప్లానింగ్ అధికారులు వీఎల్టీ చార్జీలను తగ్గించి పర్మిషన్ కు ఫైల్ ను ముందుకు కదుపడం వెనుక బీఆర్ఎస్ లీడర్లే ఉన్నారని బల్దియా కోడై కూస్తోంది.



## రోడ్డు వెడల్పు,సెంట్రల్ లైటింగ్ పొడవు పెంచాలి

**బాల్కొండ విశాలభారతి:** భీమ్‌గల్ మున్సిపల్ తో పాటు మెండోరా మండల కేంద్రంలో కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ఇప్పటికే ప్రారంభించారని అందుకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మెండోరా మండల కేంద్రం ప్రజా ప్రతినిధులు,భీమ్‌గల్ మున్సిపల్ కౌన్సిలర్లు, వి.డి.సి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భీమ్‌గల్ మున్సిపాలిటీ కేంద్రంలో మరో 450 మీటర్ల పొడవు,మెండోరా మండల కేంద్రంలో మరో 200 మీటర్లు సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రికి మెండోరా ప్రజా ప్రతినిధులు, భీమ్‌గల్ మున్సిపల్ కౌన్సిలర్లు, వి.డి.సి సభ్యులు ఆదివారం హైదరాబాద్ లో మంత్రి వేములకు వేరు వేరుగా వినతి పత్రం అందజేశారు.మంత్రి అందుకు సానుకూలంగా స్పందించి ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# పోడు పంపిణీ లొల్లి..

- పట్టాలు బుక్కులు రాక ఇబ్బందులు గురవుతున్న అన్నదాతలు



**నిజామాబాద్ బ్యూరో, విశాల భారతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోడు భూముల హక్కు పత్రాలు పంపిణీ జరుగుతున్న విషయం తెలిసింది.. ఈ నేపథ్యంలో పోడు భూముల అర్హులను ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టిందా లేదా అనేది విషయంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం తండాల్లో కొందరు గిరిజనులు తాము ఎన్నో సంవత్సరాల సాగు చేస్తున్న భూములకు పోడు భూముల హక్కులు రాలేవని నిరసనకు దిగారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిం చారు. జూన్ 2, 2014 సంవత్సరం లో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. అప్పటివరకు ఎవరైతే పోడు భూములు కలిగి ఉండి సాగు చేస్తున్న భూములకు రాష్ట్ర ప్రభుత్వం, తహసిల్దారులను, రెవెన్యూ డివిజనల్ అధికారుల పర్యవేక్షణలో పోడుభూముల హక్కు పత్రాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తహసిల్దార్లు,రెవిన్యూ డివిజన్ అధికారులు పారదర్శకంగా పోడు భూముల హక్కు దారులను ఎలా గుర్తించాలనేది సంశయంలో పడింది. ఓటు బ్యాంకు రాజకీయం గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి చేపట్టినటువంటి పోడు భూముల హక్కు పత్రాల పంపిణీ విషయం, ఎన్నికలు సమీపిస్తున్న వేళ గిరి పుత్రులకు, వారి ఓట్ల గురించి పోడు భూముల హక్కు పత్రాలను ఇస్తున్నారని రాజకీయ వేత్తలు అంటున్నారు. పత్రాల్లో కూడా ఐదు ఎకరాలలోపే భూమి ఉండాలని ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అధికారుల పేర్కొన్నారు. రాష్ట్రంలో మరొకసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టాలనే సదుద్దేశంతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, తండాలను గ్రామపంచాయతీలో గుర్తించడం, తండాలలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి 10 లక్షల మంజూరు,గిరి పుత్రులకు పోడు భూముల అక్కు పత్రాలు కల్పించడం. పథకాలన్నీ ఓట్లు దండుకోవడానికి అని ప్రతిపక్ష పార్టీలన్నీ దుమ్మెత్తి పోస్తున్నాయి. లక్ష రూపాయల రుణమాఫీ, చదువుకున్న నిరుద్యోగులకు జీవన భృతి, 2018 మేనిఫెస్టోలో పెట్టిన హామీలను తుంగలో తొక్కారంటూ విపక్ష నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని చెప్పుకొస్తున్న ఎమ్మెల్యేలు, మంత్రులు కమిషన్ల పేరిట కోట్లు గడించారని అందరూ అనుకుంటున్నా మాటే.. ఏది ఏమైనప్పటికిని 2024 సార్వత్రిక ఎన్నికలు బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పొటా పోటీన ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలతో పాటు ప్రచారం కూడా హోరా..హోరిన జరిపేందుకు ఆయా పార్టీలకు చెందిన ప్రజలు నాయకులు ఉన్నారు. బిజెపికి వస్తే ఎమ్మెల్యే సీట్లు ఉన్నాగాని క్యాండిడేట్ లేని పరిస్థితిలో ఉంది. ఎన్నికలు టిఆర్ఎస్ పార్టీకి పెద్ద సవాలు గానే చెప్పుకోవచ్చు. ఖమ్మం జిల్లాలో టీఆర్ఎస్ నేతలంతా పార్టీ నుంచి బయటకు వచ్చిందని కాంగ్రెస్ పార్టీలో చేరుతునటు ప్రచారం జరుగుతుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో డబ్బు, మద్యం ఏరులై పారు నుంది అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.



## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**తుర్కయంజాల్ విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. కమ్మగూడ 19వ వార్డు పరిధి శ్రీశ్రీ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని స్థానిక బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీనగర్‌లో ఇప్పటికే తాగునీటి సమస్యను పరిష్కరించామని.. త్వరలోనే యూజీడీ పనులకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ గౌని వినోద్‌కుమార్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ చారి, ప్రధాన కార్యదర్శి తావుల శ్రీనాథ్, గోరుగంటి జగన్, పల్లపు శ్రీనివాస్, బొమ్మరాజు అశోక్, రాయబండి వేణుగోపాల చారి, నిమ్మల రాఘవేందర్‌గౌడ్, తావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మీటింగ్ పోతే పథకాలు రావడం సిగ్గుచేటు

**కాంగ్రెస్ గెలుపును ఆపలేరు**

**నర్సింహులపేట విశాలభారతి :** కాంగ్రెస్ మీటింగ్ కు పోతే పథకాలు రావనడం సిగ్గుచేటని పార్టీ గెలుపును ఆపడం ఎవరితరం కాదని డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు.ఆదివారం మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రం నుండి ఖమ్మం జనగర్జన మీటింగ్ భారీ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో కొంత మంది బీఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ మీటింగ్ కు పోతే పథకాలు రావని చెప్పి పబ్లిక్ ను భయపెట్టారని ,పబ్లిక్ ను భయపెడితే గెలవరని పబ్లిక్ మనసులు గెలవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినికల రమేష్,లీడర్లు వెన్నం రవీందర్ రెడ్డి, రజినికాంత్ రెడ్డి, రామకృష్ణ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

- గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- డాక్టర్ అంజి యాదవ్..

**నడిగూడెం విశాలభారతి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దేహదారునికి మానసిక ప్రశాంతతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట తండా గ్రామంలో రాము నాయక్ యూత్ అధ్యక్షులు రామ్ లక్ష్మణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామీణ క్రికెట్ క్రీడను ప్రారంభించారు .ఈ సందర్బంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్టును ,టీ షర్ట్ లను అందించిన అనంతరం అయన మాట్లాడుతూ గ్రామాలలో క్రీడాకారులు ఆర్థిక ఇబ్బందుల వలన వారి ప్రతిభను వెలికి తీయలేక గ్రామాలకే పరిమితం అవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సరైన సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకున్నట్లయితే క్రీడాకారులు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతారన్నారు. క్రీడలను ఏర్పాటు చేసిన రాము నాయక్ యూత్ సభ్యులను అభినందించారు. క్రీడలను పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాము నాయక్ యూత్ అధ్యక్షులు రామ్ లక్ష్మణ్,శ్రీను,సురేష్,వీరన్న,పవన్,మల్సూర్,సైదులు,నాగు కోవిత్,ఈశ్వర్,చంటి,ఉపేందర్,లక్ష్మణ్,బిసి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయుడు దేశనేని,కతిమాల వెంకన్న,బండి గోపి,గుంజ నవీన్,చింతల గోపి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## సాయిచంద్ కుటుంబాన్ని పరామర్శించిన బండి రమేష్

**శేరిలింగంపల్లి విశాలభారతి :** తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ ఇటీవల గుండ పడుతో మృతి చెందిన నేపద్యంలో వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ఆదివారం సాయి చంద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయిచంద్ మృతికి గల విషయాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయి చంద్ సతీమణిని ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లికార్జున శర్మ, బాలరాజ్ ముదిరాజ్,శేఖర్ గౌడ్,రవీందర్,సత్యారెడ్డి , బిఆర్ఎస్ నేతలు,తదితరులు పాల్గొన్నారు.




## బీసీల పట్ల పాలకులది సవతి తల్లి ప్రేమ

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ధ్వజం**

**కోదాడ విశాలభారతి :** ప్రతిసారి ఎన్నికలు రాగానే బీసీల పట్ల పాలకులు కపట ప్రేమ వలకబోస్తూ, సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర తెలంగాణ అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. కోదాడలోని పెరిక హాస్టల్లో ఆదివారం జరిగిన కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల స్థాయి బీసీ సంక్షేమ సంఘం, ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల బీసీలకు బీసీలకు మధ్య చిచ్చులు పెట్టి అగ్రవర్ణాల వారు పబ్బం గడుపుకుంటున్న విషయాన్ని బీసీలంతా గ్రహించాలని, ఇంకెంతకాలం పాలకులు చెప్పే మోసపూరిత మాటలకు బలై అయిపోతారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యత ద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని తద్వారా బీసీలకు చట్టబద్ధంగా రావలసిన అన్ని రకాల హక్కులు పొందవచ్చు అని అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారానే ఇది సాధ్యమవుతుందని, రానున్న కాలంలో బహుజనులది అధికారం కావాలని ఆయన ఆకాంక్షించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాల్లోనూ బీసీ సంక్షేమ సంఘంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణం పూర్తి చేయాలని, ముఖ్యంగా విద్యార్థులు ఎదుర్కొట్టిన సమస్యలు వర్ణనాతీతమని, అధిక ఫీజులతో ప్రైవేటు విద్యాసంస్థలు పేద విద్యార్థులు దోపిడీ చేస్తున్నాయని, వారిని నిలువరించాల్సిన బాధ్యత బిసి విద్యార్థి సంఘం పైన ఉన్నదని అన్నారు. మహిళలు యువజనలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా అనేకం ఉన్నాయని, యువకులకు స్వయం ఉపాధి కొరకు రుణాలు ఇస్తామని గతంలో తెలంగాణ ప్రభుత్వం ఇంటర్వ్యూ నిర్వహించి చేతులు ఎత్తేసినది అని, తక్షణమే వారందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. సభకు కోదాడ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణ చారి అధ్యక్షత వహించగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లేపల్లి అంజి, బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి శ్రీనివాస నాయుడు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు నిగిడాల వీరయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం, జిల్లా గౌరవాధ్యక్షుడు శెట్టి రామచంద్రరావు, బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి పిల్లుట్ల శ్రీనివాస్తాడోజు, శ్రీకాంత్ చారి, బర్మావత్ సీతారాం సింగ్, ఎర్రసాని నాగమణి మండవ నాగమణి, కొండ అన్నపూర్ణ పాల్గొన్నారు.




## లాన్స్ నాయక్ గోపయ్య చారి త్యాగం వెలకట్టలేము

**కోదాడ విశాలభారతి :** భారత్ పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరుడైన లాన్స్ నాయక్ గోపయ్య చారి త్యాగం చిరస్మరణీయమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ఇండియన్ వేటరన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గిల్ యుద్ధ వీరుడు లాన్స్ నాయక్ గోపయ్య చారి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువులు దేశ సరిహద్దులు దాటి రాకుండా సరిహద్దుల్లో నిలబడి పహారా కాసి దేశ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. కుటుంబాలను వదిలి జీవితాలను త్యాగం చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న సైనికులు నిజమైన దేవుల్లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైనికుల త్యాగాలను విస్మరించదన్నారు. దేశం కోసం ప్రాణం త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. గోపయ్య చారి రాష్ట్ర పేరు ప్రఖ్యాతులను ప్రపంచవ్యాప్తంగా చాటారని కొనియాడారు. గోపయ్య చారి ఆశయాలను సాధించాలన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వెటర్నర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నర్ అసోసియేషన్ సభ్యులు, గోపయ్య చారి కుటుంబ సభ్యులు, మేజర్ జనరల్ రాజేష్ మనోచ, ఇండియన్ వేటరన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కెప్టెన్ జే ఎస్ సేంజర్, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ విజిని రవీందర్ రావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, కార్యక్రమ నిర్వాహకులు, ఐవిఓ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గూండా మధుసూదన్ చౌదరి, జగినీ ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్, వెంపాటి పద్మ, మధుసూదన్, కౌన్సిలర్ గుండపనేని పద్మావతి నాగేశ్వరరావు, కోట మధుసూదన్ రావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, నెమ్మది రామారావ, బాలే బోయిన సైదులు గౌడ్, ఎడవల్లి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ వాపును చూసి బలుపు అనుకుంటుంది
- బీజేపీ అంటే.. బడా జూటా పార్టీ
- బాల్కొండ అభివృద్ధి పరంపర ఎవరూ ఆపలేరు
- నా మీద ఎన్ని అసత్య ఆరోపణలు సృష్టిస్తే...అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ విశాలభారతి :** తెలంగాణ అభివృద్ధి కేసిఆర్ తోనే సాధ్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తేల్చి చెప్పారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం లోని భీమ్‌గల్,ముచ్కూర్,బాబాపూర్ గ్రామాల నుంచి బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, యువకులు హైదరాబాద్ లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. ఇవాళ్టి నుంచి మీరు నా కుటుంబ సభ్యులని అన్ని విధాల అండగా ఉంటానని మంత్రి వారితో అన్నారు.ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో, బాల్కొండలో జరుగుతున్న అభివృద్ధి చూసి కేసిఆర్ తనకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మంత్రి సాదర స్వాగతం తెలుపుతున్న అని అన్నారు.కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.కేసిఆర్ కంటే 10 ఏళ్ల ముందు కాంగ్రెస్ అధికారంలో ఉండే కదా,రైతులు,పేదల కోసం ఏం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన ఏంటో తెలంగాణ ప్రజలకు తెలుసని,కాంగ్రెస్ వాపును చూసి బలుపు అనుకుంటుందని ఎద్దేవా చేసారు. కర్ణాటక గెలుపుతో తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతం అయ్యిందని భ్రమలు కల్పిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాచికలు తెలంగాణలో పారవన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమీ ఇయ్యక పోగా అన్ని మేమే చేస్తున్నామని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.బీజేపీ అంటేనే బడా జూటా పార్టీ అని విమర్శించారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మొదలుకొని రాష్ట్రంలోని బీజేపీ మండల అధ్యక్షుడి వరకు నోరు తెరిస్తే అబద్ధాలు,అసత్యాలే మాట్లాడుతున్నారని మండిపడ్డారు.బీజేపీ,కాంగ్రెస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కేసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మంత్రి పునరుద్ఘాటించారు.

**నా మీద ఎన్ని అసత్య ఆరోపణలు సృష్టిస్తే... అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా.. మంత్రి వేముల**

బాల్కొండ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేసుకున్నామని,బాల్కొండ అభివృద్ధి పరంపర ఎవరూ ఆపలేరని మంత్రి వేముల స్పష్టం చేశారు.బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అబివృద్ధి కండ్ల ముందే కనిపిస్తుందన్నారు.సాగునీటి రంగంలో ఎస్సారెస్పీ పునరుజ్జీవనం ద్వారా,21 ప్యాకేజీ ద్వారా,మిషన్ కాకతీయ ద్వారా,చెక్ డ్యాం ల ద్వారా,24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తూ, బి.టి రోడ్లు,సి.సి రోడ్లు ,వాగుల మీద బ్రిడ్జిలు, అన్ని మండల కేంద్రాల్లో రోడ్ వెడల్పు, సెంట్రల్ లైటింగ్ ఇలా వందల కోట్లతో ఎంతో అభివృద్ధి చేసుకుంటున్నామని వివరించారు. తాను నియోజకవర్గ అభివృద్ధి కోసం తాపత్రయ పడుతుంటే నా మీద ప్రతిపక్షాలు ప్రెస్ మీట్లు పెట్టిమరి బురద జల్లే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నన్ను ఏమనకుంటే కొద్దిగా సైలెంట్ గా వెళ్తా,కానీ నా మీద ఎన్ని అసత్య ఆరోపణలు సృష్టిస్తే,అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అని సవాల్ చేశారు.ఎంత అబద్ధాలు ప్రచారం చేస్తారో, జిద్దుగా తీసుకొని అంతకు మూడు రెట్లు అభివృద్ధి చేస్తూ సమాధానం చెప్తానని బీజేపీ,కాంగ్రెస్ నేతలకు మంత్రి ఘాటుగా చురకలంటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.మధుశేఖర్, రాజారాం యాదవ్,జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి,మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య,పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్,జిల్లా నాయకులు కన్నె సురేందర్,మొహిజ్,భీమ్‌గల్ మండల ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలో రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

పందిరి వెంకటరెడ్డి వేపూరి సుధీర్

**నడిగూడెం విశాలభారతి :** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిసి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ లు అన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభకు మండలం లోని వివిధ గ్రామాల కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణను చూసి కెసిఆర్ వణుకు పుడుతుందని రాబోయే 24 ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తేలిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జనగర్జన సభకు స్వచ్చందంగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అభిమానులను అడ్డుకోవడం సోషనియ మన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పది సంవత్సరాలుగా దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని తెలిపారు. దేశ సంపదను కుబేరులకు నరేంద్ర మోడీ కట్టబెడుతుంటే రాష్ట్ర సంపాదన కేసీఆర్ తన కుటుంబానికి ధారాళంగా అప్పగిస్తున్నాడని నియంత పాలను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.రాబోయేది తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమేనన్నారు.దేశం, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. సభకు తరలిన వారిలో గుండు లింగరాజు, మన్నెం ప్రతాపరెడ్డి, షేక్ రియాజ్ షేక్ రషీద్, మేరిగ శ్రీరామ్, పందిటి నాగయ్య, గురవారెడ్డి, వంశీ, విజయ్, సాయి, మధు, వేనేష్ అరవిందు మను సన్నీ రామకృష్ణ వెంకన్న చిలకమ్మా లక్ష్మి తిరుపతమ్మ తదితరులు ఉన్నారు..

# బోధన్ బీఆర్ఎస్‌లో కలకలం

**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి :** బోధన్ భారత రాష్ట్ర సమితిలో పోలీసు కేసులు కలకలం రేపుతున్నాయి. అధికార పార్టీ లీడర్ల పై ఎమ్మెల్యే ప్రోద్బలంతో నమోదవుతున్న కేసులు పార్టీని కలవరపెడుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో బోధన్ నియోజకవర్గం గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ గా మారిన విషయం తెల్సిందే. అక్కడ బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ కు బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి భర్త, మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. గడిచిన నెలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యేను నిలదీసిన క్రమంలో శరత్ రెడ్డితో పాటు ఒక ఎంఐఎం కౌన్సిలర్ నదీం, 31వ వార్డు కౌన్సిలర్ తనయుడు అల్తాఫ్ తో పాటు మరో ఆరుగురి పై హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో శరత్ రెడ్డి మినహా మిగిలిన వారందరినీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన విషయం తెల్సిందే. అప్పటి నుంచి శరత్ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. తాజాగా మరొక భూ వివాదంలో శరత్ రెడ్డి పై ఠాణాలో కేసునమోదయ్యింది. ఈ యేడాది ఇప్పటి వరకు శరత్ రెడ్డి పై వరుసగా కేసులు నమోదవు తున్నాయి. బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన శివాజి విగ్రహావిష్కరణ సందర్భంగా జరిగిన గొడవల్లోనూ శరత్ రెడ్డి పై కేసులు నమోదయ్యాయి. మొన్నటికి మొన్న తన తల్లి పేరిట ఉన్న ట్రస్టు ద్వారా చేపట్టిన సేవాకార్యక్రమాల ఫ్లెక్సీల పై ఎమ్మెల్యే ఫోటో లేకపోవడం కొత్త వివాదానికి దారి తీసింది. రాత్రికి రాత్రే ఫ్లెక్సీలను తొలగించడంతో ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. అక్కడ ఏకంగా ఏసీపీ, సీఐలు శరత్ రెడ్డిని కాంప్రమైజ్ చేసుకోవాలని బెదిరించిన వ్యవహారం వైరల్ అయిన విషయం తెల్సిందే. బోధన్ నియోజకవర్గ కేంద్రంలో ఇప్పటికే ప్రోటోకాల్ నడుస్తున్న విషయం తెల్సిందే. మున్సిపల్ చైర్ పర్సన్ కు సంబంధం లేకుండానే పనులు జరుగుతున్నాయని గత కొంత కాలంగా ప్రోటోకాల్ గొడవలు జరుగుతున్నాయి. తాజాగా శరత్ రెడ్డి పై హత్యాయత్నం కేసుతో పాటు భూ వివాదం కేసునమోదు కావడంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లడం కలకలం రేపింది. ఎవరికి అందుబాటులో లేకుండా పోయిన ఈ విషయంలో బోధన్ నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. తాజాగా శరత్ రెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్నారన్న వదంతులు వ్యాపించాయి. శరత్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో వదంతులు నిజమో కావో చెప్పేవారు కరువయ్యారు.

బోధన్ నియోజకవర్గం నుంచి శరత్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో బరిలో ఉంటారన్న నాటి నుంచి ఎమ్మెల్యే షకిల్ ఆమెర్ మధ్య విభేదాలు పొడసూపిన విషయం తెలిసిందే. గతంలోనే శరత్ రెడ్డి వివాదంలో మంత్రి కేటీఆర్ కలుగజేసుకుని నచ్చజెప్పడంతో వివాదం సద్దుమనిగిందని అందరూ అనుకున్నారు. కానీ ఈ నెలలో శరత్ రెడ్డి పై రెండు కేసులు నమోదు కావడంతో బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ భవితవ్యం పై నీలినీడలు కమ్ముకున్నాయి. మొన్నటికి మొన్న ఎంఐఎం నాయకుల పై ఎమ్మెల్యే హత్యాయత్నం కేసులునమోదు కావడంతో వచ్చే ఎన్నికల్లో బోధన్ నియోజకవర్గంలో షకీల్ ఆమెర్ ను ఓడిస్తా మని ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ స్వయంగా ప్రకటించిన విషయం తెల్సిందే. ఇప్పుడు శరత్ రెడ్డి పార్టీకి రాజీనామా చేస్తే పెద్ద దెబ్బేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బలమైన నేతగా ఎదుగుతున్న శరత్ రెడ్డితో వివాదం షకీల్ ఆమెర్ కే చేటు అని చెబుతున్నారు.



## బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**ఉప్పల్ విశాలభారతి :** రామంతపూర్ డివిజన్ శ్రీ రామ కాలనీ కి చెందిన కత్తుల రమణ అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి కుమారుడు చందు కు 10,000/ పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా,సామజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నయీం,ఆకాష్, బోసాని పవన్ కుమార్,నరేశ్ పాల్గొన్నారు.



## మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ లక్ష్మీప్రసన్న

**నడిగూడెం విశాలభారతి :** త్రిపురవరం ప్రాథమిక వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మీప్రసన్న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం సూర్యాపేటలో జరిగిన డాక్టర్స్ డే వేడుకలలో ఉత్తమ వైద్యాధికారిగా గౌరవ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మరింత బాధ్యత పెరిగింది అన్నారు. అవార్డుకు ఎంపికై మంత్రి గారి చేతుల మీదుగా అవార్డు పొందడం ఎంతో సంతోషకరమన్నారు. డాక్టర్ లక్ష్మీప్రసన్నకు అవార్డు రావడం పట్ల మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, వైద్య సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.



## యాదయ్య కు నివాళులు అర్పించిన పారిజాత నరసింహ గౌడ్

**చిట్యాల విశాలభారతి :**వెలిమినేడు గ్రామంలోని 2వ వార్డు కి చెందిన వరికుప్పల యాదయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న అంతటి పారిజాత నరసింహ గౌడ్ యాదయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసారు.

అనంతరం ఆరూరి అంజయ్య దశదిన కర్మకి హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, ఏనుగు పద్మారెడ్డి కార్దురి అంజిరెడ్డి, కార్దురి మల్లారెడ్డి, మారగోని యాదయ్య, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్,అంశలశ్రవణ్,ఎల్లంల లక్ష్మయ్య,మాస రమేష్ గుండెపురి చంద్రయ్య, అరూరి.నర్సింహ,మేడి రాములు కంచుకొమ్ముల శివ,చిరగొని శ్రీశైలం, అరూరి పాండు ,చెరుకు. నాగరాజు చీరగోని. గణేష్,మేడి. రాజు,గోలి నరేష్ ఉమెంతలా శివ, దేశాబోయిన మురళి బైకానిస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

కొండాపూర్ యువతతో బండి రమేష్ ఆత్మీయ కలయిక

**శేరిలింగంపల్లి విశాలభారతి :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ లో తెప్ప బాలరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్లోని స్థానిక యువతతోఆత్మీయ సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని కోరుకున్నారు.మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా ఎల్లవేళలా మీకు నేను అందుబాటులో ఉంటా అని హామీ ఇచ్చారు. అలాగే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున శర్మ,గంగారం సంగారెడ్డి, నర్సింగ్ రావు,శేఖర్ గౌడ్ , రవీందర్,సత్యారెడ్డి ,అంజద్ అమ్ము,సాయిబాబు,రాహుల్, లడ్డు,విశాల్, జాన్,అమర్, అరుణ్,ప్రసాద్,సురేష్,కిరణ్, రాహుల్,అంజయ్య నగర్ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున శర్మ,గంగారం సంగారెడ్డి, నర్సింగ్ రావు, శేఖర్ గౌడ్ , రవీందర్, సత్యారెడ్డి , అంజద్ అమ్ము మరియు బిఆర్ యువసేన పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కుంజ సత్యవతి.
- చర్ల మండలంలో విస్తృతంగా ఇంటింటికి బిజెపి.

**చర్ల విశాలభారతి :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడి తొమ్మిది ఏండ్లు పాలన పూర్తి అయిన సందర్భంగా బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలలోకి చేరవేసెందుకు చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ఆదివారం చర్ల మండలం లో చర్ల టౌన్,

C కత్తిగూడెం,GP పల్లి,మొగళ్ళ పల్లి,కొత్తపల్లి తదితర గ్రామాలలో విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిది గా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి గారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెలియచేస్తూంటే మంచి స్పందన వస్తుందని,అధికార ప్రభుత్వ మోసాలను, లిక్కర్ స్కామ్,భూ మాఫీయా,ఇసుక మాఫియా,డ్రగ్స్ మాఫీయా కు పాల్పడుతున్న అధికార పార్టీ అవినీతి నిప్రజలు గ్రహిస్తున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, దానికోసం కార్యకర్తలందరు సీనియర్ నాయకుల సలహాలతో, సమన్వయంతో కలసి పని చేయాలన్నారు. అధికార పార్టీ ని ఎదిరిస్తూ ,అక్రమ కేసులకు భయపడకుండ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని,370 డి ఆర్టికల్ తో జమ్మూ కాశ్మీర్ లో సంక్లిష్ట పరిస్థితుల నుండి సాధారణ స్థితికి తీసుకొచ్చామని, అలాంటిది తెలంగాణా లో అధికారం చేపట్టడం అంత కష్టం ఏమి కాదని,దేశం లో మోడి పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉంటే కేసీఆర్ పాలన అవినీతి కి ఆదర్శం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,అల్ప కాలిక విస్తారిక్ చిక్కం మోహిని,,మండల అధ్యక్షులు నక్కా కన్నా రావు,ఎడవల్లి శేషగిరి రావు,కార్యదర్శి ఆలెం సమ్మయ్య, కొండేటి చంద్ర శేఖర్,పాయల లక్ష్మి, ముత్యాల తాతాజీ,చిడెం జగన్,రాచకొండ అనిల్ కుమార్,పగడాల శ్రీధర్,గుమ్మల వేణు,మునిగెల రమణయ్య,సతీష్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## బాధితురాలికి,ఆర్థిక సహాయం అందజేసిన బిఎల్అర్

**ఉప్పల్ విశాలభారతి :** రామంతపూర్ డివిజన్ కు చెందిన సుభద్ర ( 60) అనారోగ్యంతో బాధపడుతూ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గం లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన మా ట్రస్ట్ అండగా వుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో యాకంత్,హరీష్,గణేశ్ , అబ్బు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. బి ఎల్ ఆర్ చారిటబుల్



ట్రస్ట్ ద్వారాఉప్పల్ నియోజకవర్గం లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన మా ట్రస్ట్ అండగా వుంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో యాకంత్,హరీష్,గణేశ్ ,అబ్బు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ సమస్యలు పరిష్కరిస్తా

**ఉప్పల్ విశాలభారతి :** ఆటో యూనియన్ సమస్యలు పరిష్కరిస్తా అని బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్,వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన ఆటో యూనియన్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా బి ఎల్ ఆర్ సానుకూలంగా స్పందించి తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మాస శేకర్ , ఆటో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి, రఫిక్, మల్లేశ్, తిరుపతి, వెంకటేశ్,శివ శంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,గజ్జల సత్యరాజ్ గౌడ్, అవినాష్ యాదవ్, కట్ట వీరారెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్, సాయి ధీరజ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే డయాగ్నస్టిక్స్ హబ్

- ముఖ్యమంత్రి చొరవతో వైద్యరంగంలో తెలంగాణ నెంబర్ వన్
- మహిళల క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా మెమోగ్రఫీ టెస్ట్ లు
- సూర్యాపేట మెడికల్ కాలేజ్ ఆసుపత్రి లో 134 పరీక్షలన్నీ ఫ్రీ
- సకల సదుపాయాలతో భవన నిర్మాణం
- డయాగ్నస్టిక్ హబ్ ను ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి





**సూర్యాపేట- విశాలభారతి:** పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలనుంచి పుట్టిందే తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. వైద్య రంగం లో ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. కేసీఆర్ తీసుకున్న చర్యలతో వైద్యరంగం లో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. చిన్నచిన్న పరీక్షలకు సైతం పల్లె ప్రాంతాల నుండి పట్టణాల నుండి ప్రైవేట్ డయాగ్నస్టిక్స్ సెంటర్ల కు వెళ్లి డబ్బులు వృధా చేసుకాకుండా ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ,టీ డయాగ్నస్టిక్స్ హబ్ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కేంద్రాలలో 134 వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మహిళలు బ్రెస్ట్,సర్వైకల్ క్యాన్సర్ల వంటి బారిన పడుతుండటాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్,క్యాన్సర్లను ముందుగా గుర్తించే మమోగ్రఫీ టెస్టులను కూడా తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్లో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

ఏ చిన్న అనుమానం వచ్చిన మహిళా సోదరీమణులు తమ గ్రామాల్లో పట్టణాల్లో ఉండే ఆశా వర్కర్లను సంప్రదించి మమో గ్రఫీ స్క్రీనింగ్ టెస్టను చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇటువంటి క్యాన్సర్లైన ముందుగా గుర్తిస్తే తగిన చికిత్స ద్వారా నివారించవచ్చన్న మంత్రి, ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రజలు ముఖ్యంగా మహిళ సోదరీమణులు వినియోగించుకోవాల్సిన కోరారు. పల్లె దవఖాన,బస్తీ దవాఖాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు వైద్య సిబ్బంది,ప్రజాప్రతినిధులు తెలంగాణ డయాగ్నిసిక్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రానికి రాకుండానే 134 వైద్య పరీక్షలు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు సూర్యాపేట జిల్లా కేంద్రానికి రాకుండానే టీ డయాగ్నొసిక్స్ సేవల వినియోగించుకోవచ్చునని మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.

అనారోగ్యం చేసిన క్రమంలో ప్రజలు తమకు అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శాంపిల్స్ ఇస్తే సరిపోతుందని అన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాలు ప్రజలు ఇచ్చిన శాంపిల్స్ ని జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన తెలంగాణ డయాగ్నోసిక్స్ అత్యాధునిక ల్యాబ్ తీసుకొచ్చి ఇక్కడ పరీక్షలు నిర్వహించిన అనంతరం రిపోర్టును సంబంధిత ప్రాథమిక కేంద్రాలకు చేరవేస్తారని తెలిపారు. ప్రజలకు ఏదైనా అనారోగ్య కారణాలు ఉంటే సంబంధిత వైద్యులు రిపోర్టులను బట్టి తెలియజేస్తారని తెలిపారు.. కాబట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రజలందరూ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా మంత్రి జగదీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## రోగులకు సంవత్సరం పాటు అల్పాహారం పంపిణీ హర్షణీయం

**విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**సూర్యపేట విశాలభారతి :** సమాజంలో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు రోగులకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గండూరి రామస్వామి జానకమ్మ, గండూరి సత్యనారాయణ, జోనాల జ్ఞాపకార్థం బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు నిర్వహించనున్న అల్పాహారం కార్యక్రమాన్ని మంత్రి జగదీష్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, బైరు వెంకన్న, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, సెక్రటరీ రంగు దిలీప్ కుమార్,ట్రెజరర్ బెజగం ఫణి,బండారు రాజా, నూకల వెంకట రెడ్డి,రాచకొండ శ్రీనివాస్, వాంకుడోతు వెంకన్న,మీలా వంశి, బజ్జూరి శ్రీనివాస్,తెరటపల్లి సతీష్,భోనగిరి విజయ్, మిర్యాల సుధాకర్,గుండా శ్రీధర్,వుల్లి రామాచారి,మంచాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యశాఖలో నాల్గవతరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

**హరీష్ రావుకు విజ్ఞప్తి చేసిన రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాల్గవ తరగతి ఉద్యోగులు**

**ఇబ్రహీంపట్నం విశాలభారతి :** ప్రభుత్వం గతంలో మాట ఇచ్చినట్లుగా వైద్యశాఖలో నాల్గవతరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసి ఆ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు రమేష్ కుమార్ మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలకు పైబడి ఆఫీస్ సబార్డినేట్లుగా ఏలాంటి పదోన్నతులు లేకుండా పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వం 2017,2018,2019లో అర్హులైన వారికి పదోన్నతులు కల్పిస్తామన్నారని తెలిపారన్నారు. కానీ ఇప్పటికీ పదోన్నతులు ఇవ్వలేదన్నారు. ఈ విషయమై మంత్రిగారిని కోరగా సానుకూలంగా స్పిందించారని, వీలైనంత త్వరలో అర్హులైన అందరికీ పదోన్నతులు కల్పిస్తామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి సబితా

**ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు**

**మహేశ్వరం,రంగారెడ్డి విశాల భారతి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీనగర్ కాలనీ ఫ్యాబ్ సిటీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదివారం సందర్శించారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకోసమే కేంద్ర ప్రభుత్వ పథకాలు

- కందుకూరులో మహా జన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికీ బీజేపీ
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్.

**మహేశ్వరం, రంగారెడ్డి విశాలభారతి:** పేదల కోసమే కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ తెలిపారు. మహా జన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా రంగారెడ్డి జిల్లా కందుకూరు లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్ల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పేదలకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో అమలౌతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో కేంద్రం వాటా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహ్మా రెడ్డి, కందుకూరు ఎంపీపీ మంద జ్యోతి, నాయకులు కదారి జంగయ్య యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరైన నష్టపరిహారం ఇస్తేనే ఇండస్ట్రియల్ పార్క్ కి భూములిస్తాం

- ఇండస్ట్రియల్ పార్క్ కి భూములు ఇచ్చిన రైతులకి తగు నష్టపరిహారం ఇవ్వాలి
- 15 లక్షలకు తీసుకొని రూ.1 కోటికి అమ్ముతున్నారు
- నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

**చిట్యాల విశాలభారతి :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం లోని 396, 415, 418 సర్వే నంబర్లలో 316 ఎకరాల భూములను ప్రభుత్వం గతంలో ఇండస్ట్రీయల్ పార్కు పేరిట సేకరణకు ఆదేశాలిచ్చింది. నష్ట పరిహారం తక్కువ ఉండడంతో గత కొన్ని నెలలుగా దీని పై రైతులు ఆందోళన చేస్తున్నారు. దీంతో భూసేకరణ ఆగిపోయింది. కొంత మంది భూబకాసురులు దీని పై కన్నేసి లోలోపల మాట్లాడి కొంత మంది భూములను ప్రభుత్వానికి సరెండర్ చేయించినట్టుగా కొంత మంది రైతులు ఆరోపిస్తున్నారు. కోట్ల భూమిని కేవలం రూ.15 లక్షలకు ఇవ్వాలని బెదిరిస్తున్నారని రైతులు కన్నీరు పెట్టారు. రూ.15 లక్షలకు రైతుల నుంచి తీసుకొని రూ. 1 కోటి 1 లక్షకు సర్కార్ అమ్ముకుంటుందని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు స్పష్టత లేకుండా భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని రైతులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతులు పోలగోని సత్తయ్య, అంశల సత్యనారాయణ, అంశల వెంకటేష్, సింగిరెడ్డి అనంతరెడ్డి, సామ రాంరెడ్డి, మెట్టు శ్రీశైలం, అరూరి మణెమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## పండగ సాయన్న సేవా పురస్కారాలు

**హైదరాబాద్ విశాలభారతి :** ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ లో పలు రంగాలలో సమాజానికి సేవలు అందిస్తున్న ముదిరాజ్ ప్రతిభ మూర్తులకు పండుగ సాయన్న సేవా పురస్కారాల కార్యక్రమం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ ల ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 128 మంది ముదిరాజ్ లను ఘనంగా సన్మానించారు.అలానే స్వాతంత్ర్య సమరయోధురాలు 94ఏళ్ల కుందేటి పెద్దమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షుడు శివ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు రమేష్, కురుమూర్తి, నర్సింహా, కార్తీక్, కోట్ల పుష్పలత, అచ్చునురి కిషన్, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడారు. ముదిరాజ్ కులానికి చేసిన సేవలను గురించి వివరిస్తూ బీసీఏ గ్రూపులో చేర్చే అంతవరకు పోరాటం చేస్తూనే ఉండాలని ముదిరాజులు అన్నిసంఘాలు ఏకమై పోరాడాలని సూచించారు.



## శ్రీరామ కోటి గీత జ్ఞాన యజ్ఞంలో పాల్గొన్న దేవేందర్ నాయక్

**మాల్ విశాలభారతి :** మాల్ పట్టణంలో జరిగిన 29 వ శ్రీరామ కోటి గీత జ్ఞాన యజ్ఞానికి ఊరే లక్ష్మణ్ మరియు ఊరే శ్రీను ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా వడిత్య దేవేందర్ నాయక్ యజ్ఞంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని, శ్రీరామ నామాన్ని పదే పదే జపించడం ద్వారా మానసిక ప్రశాంతతను, శాంతిని, సానుకూల శక్తి వస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి రోజు శ్రీరామ రామ రమేతి రమే రామ మనోరమే సహస్రనామ తతుల్యం రామనామ వరాననే మంత్రాన్ని జపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, తక్కెళ్లపల్లి మాజీ సర్పంచ్ సుగుణ సాగర్, బోలగొని మల్లయ్య, అంకం శ్రీనివాస్, బి.వెంకటయ్య, ఎ. ప్రవీణ్ ఎ. కృష్ణయ్య, వి.గోపి, కె.శ్రీనివాస్, కె.లక్ష్మణ్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## ఎమ్మెల్యే సిడిపి నిధులతో నూతన పైప్ లైన్ పనులు శంకుస్థాపన

**హాలియ విశాలభారతి :** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డు అలీనగర్ గ్రామంలో ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సిడిపి నిధులు 2 లక్షల రూపాయలతో నూతన పైప్లైన్ పనులకి రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ యడవెల్లి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కోఆప్షన్ నెంబర్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్, మాజీ సర్పంచ్ ఆవుల సైదులు నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు ,మోసినలి, మహమూద్ అలీ, అన్వర్ ఖాన్, అంజద్ ఖాన్, పిట్టల శ్రీను, యాకుబ్,వజ్జ కొండల్, హబీబ్, మహబూబ్ అలీ, హాజి, సర్వర్,మర్రి మధు, జావీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు..

## ఇండ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద 5లక్షలు ఇవ్వాలి

- కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలి
- జిట్టా నగేష్



**చిట్యాల విశాలభారతి :** ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇంటి స్థలంతోపాటు గృహ లక్ష్మి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కెవిపియస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శనివారం నాడు రాత్రి జరిగిన ప్రజా సంఘాల ఐక్య వేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలు ఇండ్ల స్థలాలకు సేకరించిన భూమిని ఇంటి స్థలం లేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. నకిరేకల్ నియోజక వర్గంలో పూర్తి ఐన డబుల్ బెడ్ రూం ఇండ్లు వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని కోరుతూ ఈ నెల 3వ తేదీన నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిపే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరమళ్ళ వెంకన్న అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాములు,లోడె విష్ణుమూర్తి, రూపని ఇద్దయ్య,రొండి మారయ్య, బొడ్డు నర్సింహా, మామిడి గణేష్,వీరమళ్ళ శంకరయ్య, మెట్టు చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదం వ్యక్తి మృతి



**చిట్యాల విశాలభారతి :** చిట్యాల మండలం పెద కాపర్తి జాతీయ రహదారి 65 పై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందడం జరిగింది. హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. మృతుడు బాచు సింగ్ (52) వెస్ట్ బెంగాల్ చెందిన వ్యక్తి గా గుర్తించారు. మృతుడి భార్య అంజన సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

## చదువుల తల్లి శృతికి అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**పాలకుర్తి విశాలభారతి :** పాలకుర్తి గూడూరు గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ చెరిపెల్లి శ్రుతి నీట్ రాసి 454 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ఎస్సి కేటగిరీలో 9,292 ర్యాంక్ తో సత్తా చాటింది కానీ చదువుని కొనసాగించాలంటే తగిన ఆర్థిక స్థోమత లేనందున దాతల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఆ అమ్మాయికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది.ఆ అమ్మాయిని కలిసిన ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,జనరల్ సెక్రటరీ జీడి హరీష్ లు రాపాక స్వాతి నాగరాజు సహకారంతో 5000/ ఐదు వేల రూపాయలను అందించి ట్రస్ట్ తరుపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.



## వరికుప్పల యాదయ్య కు నివాళులర్పించిన ధైద రవీందర్

**చిట్యాల విశాలభారతి :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వరికుప్పల యాదయ్య గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ధైద రవీందర్ యాదయ్య పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సింగిల్ విండో వైస్ ఛైర్మన్ బొంతల అంజిరెడ్డి, కొంపెల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, సర్పంచ్ మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్ రెడ్డి, ఖాజా పాషా, సత్తయ్య, కాటమయ్య, తాటికొండ సత్యనారి, సత్తిరెడ్డి, చీమల శ్రీను, గిరి, సుధాకర్, నరేందర్, సాయి, శ్రీశైలం, బుచ్చయ్య, హరికృష్ణ, లింగయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజయ్య, సత్తయ్య, పుల్లయ్య, స్వామి, అయిలయ్య, పబ్బు శేఖర్ యం.డి యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక సతీష్, పందిరి సతీష్ తదితరులు నివాళులర్పించారు.

# ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన నీలం
- ఆలయ కమిటీకి 3 లక్షల చెక్కు అందజేత





**పటాన్ చెరువిశాలభారతి :** దేవాలయాల అభివృద్ధి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. భారతినగర్ డివిజన్ ఎల్ఐజీలోని శ్రీ మహాగణపతి చంద్రమౌళీశ్వర, రాజరాజేశ్వరి, దత్తాత్రేయ సహిత, శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి 8 లక్షల రూపాయలు విరాళం అందించేందుకు ఇచ్చిన హామీలో భాగంగా నీలం మధు ఆదివారం 3 లక్షల రూపాయలు అందించారు. మిగతా ఐదు లక్షలు త్వరలో అందజేయనున్నారు. దేవాలయంలో శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద స్వామి వారి 20వ చాతుర్మాస వ్రత దీక్షా మహోత్సవం సందర్భంగా శ్రీ దత్తవిజయానంద తీర్థ స్వామిజీ షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని నీలం మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మేనేజింగ్ చైర్మన్ శ్రీనివాస్ రాజ్, కమిటి సభ్యులు బాలసుబ్బా రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సోమయ్య, సత్యానారాయణ, భక్తులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులుపాల్గొన్నారు.



"రెరా" ఛైర్మన్ గా తనను నియమించినందుకు సచివాలయంలో సభ్యులు శ్రీనివాస రావు, లక్ష్మీనారాయణలతో మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుకు ఛైర్మన్ సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రెరా ఛైర్మన్, సభ్యులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు.



## పేదలపై భారం మోపుతున్న ప్రభుత్వం

- కూరగాయల ధరలను వెంటనే తగ్గించాలి
- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా
- మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో నిరసన

**పటాన్ చెరు విశాలభారతి :** ధరలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై భారం మోపుతోందని మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు పెరిగిన కూరగాయల ధరలను వ్యతిరేకిస్తూ పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో మాజీ సర్పంచ్ జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాట సుధా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విపరీతంగా పెరిగిన కూరగాయల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరలతో కూరగాయలు కొని తినే పరిస్థితులు లేరని చెప్పారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో పేద ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలకు తోడు కూరగాయల ధరలు కొండెక్కడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూరగాయలు, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు విమర్శించిరు. దళారులను అదుపు చేయలేక పోవడమే ధరలు పెరుగుదలకు కారణమని కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- యువకులకు క్రికెట్ కిట్లు అందజేత

**పటాన్ చెరు విశాలభారతి :** యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. అమీన్ పూర్ మండలం పటేల్ గూడలోని వివిధ కాలనీలకు చెందిన యువకులకు ఆదివారం ఆయన క్రికెట్ కిట్లను అందజేశారు. పటేల్ సుధాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నీలం మధు చేపడుతున్న సేవ కార్యక్రమాలు గొప్పవని కాలనీవాసులు అభినందించారు. నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా ఎన్ఎంఆర్ యువసేన ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందిస్తున్నట్టు తెలిపారు. యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని కోరారు. క్రీడలు యువకులను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాము, వినోద్, రమణ, సంతోష్, వినోద్,చందు, రమేష్, రాజేందర్, మలికర్జున్, హర్ష, విజయ్, సాయి, కృష్ణ, శ్రీనివాస్, అశోక్, రవీందర్, శివ, వెంకట్ రావు, సందీప్, నంద కిషోర్, సురేష్, సందీప్, కాలనీ వాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు విశాలభారతి :** జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్లలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీలో 42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో కాలుష్యానికి చిరునామాగా ఉండే ఈ ప్రాంతం నేడు గేటెడ్ కమ్యూనిటీలకు నివాసంగా అభివృద్ధి చెందిన సంతోషకరమన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఆల్విన్ కాలనీ నుండి సింఫనీ కాలనీ వరకు మూడు కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేశామని, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ మెడోస్ మీదుగా సింఫనీ వరకు మరో సిసి రోడ్డు నిర్మాణం అందుబాటులోకి తీసుకొని వచ్చామని తెలిపారు. వీటి మూలంగా పది కాలనీల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చింద
ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జర్నలిస్టు కాసాల సుధాకర్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు విశాలభారతి :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో కులవృత్తుల ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన కుమ్మరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉనికి కోల్పోతున్న కులవృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. కులవృత్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇటీవల బీసీ బంధు పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో కుల వృత్తుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో వివిధ కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే నెలలో కుమ్మరుల కోసం 500 గజాల స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, కుమ్మరి సంఘం ప్రతినిధులు మల్లేష్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజా ప్రతినిధులు, కుమ్మరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# పేదింటి ఆడబిడ్డలకు బాసటగా మేముసైతం





- ప్రజా సేవకు శ్రీకారం, హాజరైన ప్రభుత్వ విప్ రేగా, ఇన్కమ్ టాక్స్ కమీషనర్ జీవన్ లాల్
- వృద్ధాశ్రమ నిర్వాహకులకు సన్మానం

**మణుగూరు విశాలభారతి :** మణుగూరు మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఎంతోమంది పేదింటి ఆడబిడ్డలకు బాసటగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆదివారం హనుమాన్ ఫంక్షన్ హాల్లో మేముసైతం మిత్రమండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ప్రత్యేక అతిథులుగా ఇన్కమ్ టాక్స్ కమీషనర్2 హైద్రాబాద్ జీవన్ లాల్, గమన్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నందకిషోర్, గౌరవ అతిథులుగా డాక్టర్ జయశ్రీ, అంతర్జాతీయ మిమిక్రీ ఆర్టిస్ట్ రమేష్ లు హాజరయ్యారు. వీరిని వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ మేముసైతం మిత్రమండలి. సభ్యులు ఘన స్వాగతం పలికారు. కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు అనుకున్నదే తడవుగా రెండు తెలుగు రాష్ట్రాల ఆంధ్రప్రభ జీఎం పసునూరి భాస్కర్ తన మేధాశక్తితో ఆలోచించి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టును స్థాపించారన్నారు.
మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను సర్వనియోగం చేసుకుని పేదింటి ఆడబిడ్డలు ఆర్థికాభివృద్ధి మెరుగుపర్చుకోవాలని ఇన్కమ్ టాక్స్ కమీషనర్ హైద్రాబాద్ జీవన్ లాల్ అన్నారు. మేము సైతం ఏ. మంత్రమండలి ట్రస్ట్ కుట్టుమిషన్, బ్యూటిషియన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసే మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పుట్టింటి కానుక పేరుతో కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.
మేముసైతం మిత్రమండలి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టింటి కానుక పేరుతో తోగ్గూడెం, సమితిసింగారం గ్రామపంచాయితీల్లో నూతనంగా ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాలను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, ప్రముఖ డాక్టర్ జయశ్రీ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మేముసైతం మిత్రమండలి ద్వారా వృత్తివిద్యా కోర్సులకు శిక్షణ అందిస్తున్న శిక్షకులు రమా, కళ్యాణి, కరుణారెడ్డి, లక్ష్మణ్ లను శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అదే విధంగా కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 50నుంచి మహిళలకు కుట్టుమిషన్లు 150మందికి శిక్షణ ధృవీకరణ పత్రాలను డాక్టర్ నందకిషోర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా మిమిక్రీ రమేష్ ప్రదర్శన అందరిని అలరించాయి.
ఈ కార్యక్రమంలో మణుగూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాల పేరుకే..

**బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరీ శంకర్.**

**హైదరాబాద్ విశాలభారతి :** టిఆర్ఎస్ 9 ఏళ్ల పాలన ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా ముందు ఉందని మంత్రి కేటీఆర్ చెప్పిన వాక్యాలు చాలా హాస్యాస్పదము అహంకారంగా ఉన్నాయని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరీ శంకర్ ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో తన వైఫల్యాలను కపిపుచ్చుకోవడానికి ఈ యొక్క తొమ్మిదేళ్ల దశాబ్ది ఉత్సవాలు తెరపైకి తీసుకు వచ్చిందన్నారు. ఈ ఉత్సవాల పేరుతో కోట్లాది ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ వారి స్వార్థ ప్రయోజనాలకు ముందస్తు ఎన్నికల కొరకు అధికారకంగా నిర్వహిస్తున్నారని విమర్శించారు. రైతు సంబరాలు చేసుకున్నారు చెరువుల పండుగ అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని, అకాల వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోతే కనీసం నష్టపరిహారం అందించలేదని మండిపడ్డారు.



## బిజెపి బైక్ ర్యాలీ

**సికింద్రాబాద్ విశాలభారతి :** మహాజన్ సంపార్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం బీజేవైఎం సీతాఫల్మండి డివిజన్ ఆధ్వర్యంలో అంబాల రాజేశ్వర్ రావు నేతృత్వంలో సీతాఫల్మండి నుండి చిలకలగూడ వరకు ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేరళ స్టేట్ బీజేవైఎం ప్రతినిధి ప్రసాద్ మోహన్, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, కందాడి నాగేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, దేశ భద్రత కోసం తీసుకున్న నిర్ణయాలపై కరపత్రాల ద్వారా బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు శ్రేణులు భారీగా పాల్గొన్నారు.



## త్వరలో ఉస్తాద్ భగత్ సింగ్ రెండవ షెడ్యూల్ ప్రారంభం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ కలిసి 'గబ్బర్ సింగ్' కంటే చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అందించడానికి పని చేస్తున్నారు. డెడ్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై రవిశంకర్, నవీన్ యెర్నేని భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సెకండ్ షెడ్యూల్ త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి, అతని టీం నెక్స్ట్ షెడ్యూల్ కోసం భారీ సెట్‌ను నిర్మించారు. అక్కడ పవన్ కళ్యాణ్, ఇతర తారాగణంపై కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. రెండవ షెడ్యూల్ ప్రారంభానికి ముందు మేకర్స్ కొన్ని వర్కింగ్ స్టిల్స్‌ని విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ విభిన్నమైన గెటప్‌లలో కనిపిస్తున్నారు. ఖాకీ యూనిఫాంలో డాషింగ్ గా కనిపిస్తుండగా, ఇతర స్టిల్స్‌లో తన స్వాగ్ తో ఆకట్టుకున్నారు. హరీష్ శంకర్, పవర్ స్టార్‌తో సన్నివేశాలను చర్చిస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఇన్నాళ్లూ ఇద్దరి మధ్య పెరిగిన బంధాన్ని ఈ పోస్టర్లన్నీ చూపిస్తున్నాయి. మరోసారి పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయడం హరీష్‌కి మరో పెద్ద అవకాశం, ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో సినిమా చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## అన్నపూర్ణ ఫోటో స్టూడియో ట్రైలర్ రిలీజ్

సినిమాకు మంచి హైప్ ఏర్పడిన సంగతి తెలిసిందే. పాటలు, టీజర్‌తో అందరిలోనూ ఆసక్తిని పెంచేశారు. ఈ చిత్రాన్ని బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు. చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన ఈ చిత్రంలో మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశాడు. అన్నపూర్ణ ఫోటో స్టూడియో ట్రైలర్ చూస్తుంటే అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. కామెడీ, ప్రేమ, సస్పెన్స్, థ్రిల్లర్, క్రైమ్ డ్రామా ఇలా అన్నీ ఉన్నాయి. ఇక 80, 90ల నేపథ్యాన్ని ఎంచుకోవడంతో ఓ ఫ్రెష్ ఫీలింగ్ వచ్చింది. నాటి వాతావరణాన్ని చక్కగా క్రియేట్ చేశారు. ఇక పాటలు, నేపథ్య సంగీతం, కెమెరా వర్క్ ఇలా అన్నీ కూడా ట్రైలర్‌లో అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో ట్రైలర్‌ను ఇప్పుడే లాంచ్ చేశాను. రంగమ్మ అనే పాట రెట్రో ఫీలింగ్‌ను ఇచ్చింది. టీజర్ కూడా బాగా నచ్చింది. ట్రైలర్ అద్భుతంగా ఉంది. జూలై 21న ఈ సినిమా థియేటర్లో వస్తోంది. అందరూ తప్పక చూడండి. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. బిగ్ బెన్ స్టూడియోస్ నా కెరీర్‌లో ఎంతో ఇంపార్టెంట్. బిగ్ బెన్ స్టూడియోస్ వల్లే పెళ్లి చూపులు సినిమా రిలీజ్ అయింది. యశ్ మామకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. యశ్ రంగినేని మాట్లాడుతూ.. 'విజయ్ ఎప్పుడూ కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తూనే వస్తున్నారు. అన్నపూర్ణ ఫోటో స్టూడియోస్‌ను సపోర్ట్ చేసినందుకు థాంక్స్. రెట్రో ఫీలింగ్‌ను తీసుకు రావాలనే ఇలాంటి బ్యాక్ డ్రాప్‌ను ఎంచుకున్నాం. మంచి సంగీతం ఈ సినిమాకు లభించింది. ప్రథమార్థం అంతా కూడా ఎంతో ఫన్నీగా ఉంటుంది. సెకండాఫ్ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఉంటుంది. జూలై 21న ఈ చిత్రం రాబోతోంది. అందరూ తప్పక చూడండి' అని అన్నారు.



## శకపురుషుడు ఎన్.టి.ఆర్. రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్




తెలుగు జాతికి గుర్తింపు, గౌరవాన్ని తీసుకొచ్చిన మహనీయ నటుడు, నాయకుడు నందమూరి తారక రామారావు అని, ఆయన తెలుగు జాతికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఎన్.టి.ఆర్. శకపురుషుడని ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎన్.టి.ఆర్. శతాబ్ది సందర్భంగా, ఎన్.టి.ఆర్. శాసనసభ ప్రసంగాలు, ఎన్.టి.ఆర్. చారిత్రక ప్రసంగాలతోపాటు శకపురుషుడు ప్రత్యేక సంచికపై సమాలోచను ఎన్.టి.ఆర్. సెంటినరీ కమిటీ ఆదివారం రోజు నిర్వహించింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయేంద్రప్రసాద్ ఎన్.టి.ఆర్. సినిమా, రాజకీయ జీవితంపై వెలువరించిన శకపురుషుడు ఆయన ప్రసంగాల పుస్తకాలను ఈ తరం తప్పకుండా చదవాలని ఎన్.టి.ఆర్. నుంచి స్ఫూర్తి పొందాలని ఆయన అన్నారు. లోక్ సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ.. ఎన్.టి.ఆర్. పేద ప్రజల అభ్యున్నతి కోసం విశేషమైన కృషి చేశారని, ముఖ్యమంత్రిగా అలాంటి వారు ప్రపంచంలోనే గొప్ప అరుదుగా ఉంటారని ఆయన అన్నారు. ఆయన ఏది అనుకుంటే అది సాధించిన దాకా నిద్రపోరని 40 సంవత్సరాల క్రితమే ప్రతిపక్షాలను ఐఖ్యం చేసిన ఘనత ఎన్.టి.ఆర్.ది అని చెప్పారు. కమిటీ వెలువరించిన ఈ మూడు గ్రంథాలు ఎన్.టి.ఆర్. వ్యక్తిత్వాన్ని, ఔన్నత్యాన్ని తెలియజేస్తాయని ఈ గ్రంథాలు ప్రజలందరికి చేరాలని తాను కోరుకుంటున్నాని ఆయన చెప్పారు. డా. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. ఎన్.టి.ఆర్. తనకు దైవంతో సమానమని ఆయనతో పనిచేసే అవకాశం అదృష్టం కలిగాయని ఆయన శతాబ్ది సందర్భంగా కమిటీ వెలువరించిన మూడు గ్రంథాలలో శకపురుషుడు అత్యున్నతమైనది అలాంటి గ్రంథాన్ని ఈ తరం పాఠకులకు అందించినందుకు కమిటీని అభినందిస్తున్నాని శకపురుషుడు ప్రతి ఇంటిలో ఉండదగ్గ పుస్తకమని ఆయన చెప్పారు.

## టాలీవుడ్డా... బాలీవుడ్డా?

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతూ వరుస అవకాశాలు దక్కించుకున్న అందాల భామ పూజా హెగ్డే. ఈ అమ్మడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో అరవింద సమేత అల వైకుంఠపురంలో సినిమాలో రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ కొట్టింది. గుంటూరు కారం మూవీ కోసం ముందుగా పూజాహెగ్డేని త్రివిక్రమ్ తీసుకున్నారు. సడెన్ గా ఏమైందో స్క్రిప్ట్ మారడం ఆమెని సినిమా నుంచి తప్పించి శ్రీలీలని రిప్లేస్ చేయడం జరిగిపోయింది. ఇక హరీష్ శంకర్ అయితే రెండేళ్ళ నుంచి ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో నువ్వే హీరోయిన్ అంటూ ఆశపెడుతూ వచ్చాడు. ఫైనల్ గా సినిమా స్టార్ట్ అయ్యేసరికి పూజా హెగ్డేని పక్కన పెట్టి శ్రీలీలని హీరోయిన్ గా ఖరారు చేసుకొని ఆమెతో కొన్ని సీన్స్ కూడా తీసేశారు. ఇలా సూపర్ స్టార్ మహేష్ బాబుతో మహర్షి తర్వాత మరోసారి జత కట్టే ఛాన్స్ ని పూజా హెగ్డే కోల్పోయింది. ఆలాగే పవర్ స్టార్ తో నటించే అవకాశం కూడా మిస్ అయ్యింది. కారణాలు ఏంటి అనేది తెలియకపోయిన ఇప్పుడు తెలుగులో ఆమె చేతిలో ఎలాంటి ప్రాజెక్ట్ లేదనేది మాత్రం క్లియర్. ఈ నేపథ్యంలో పూజా హెగ్డే ప్రస్తుతం బాలీవుడ్ పై ఫోకస్ పెట్టిందంట. అలాగే తమిళంలో ఒక సినిమాకి ఒకే చెప్పింది. కార్తి హీరోగా లింగుస్వామి దర్శకత్వంలో తెరకెక్కనున్న పయ్యా 2 కోసం పూజా హెగ్డేని హీరోయిన్ గా ఎంపిక చేశారు. హిందీలో సల్మాన్ ఖాన్ తో కిసికి జాన్ కిసికా భాయ్ సినిమాలో పూజా నటించింది. ఈ చిత్రం ఫ్లాప్ అయిన సల్మాన్ ఖాన్ బ్లెస్సింగ్స్ మాత్రం ఉన్నాయి. సల్లు భాయ్ రిఫరెన్స్ తో బాలీవుడ్ లో అవకాశాలు పెంచుకునే పనిలో ఈ ముద్దుగుమ్మ ఉందంట. ఇప్పటికే రెండు పెద్ద ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. త్వరలో వీటిపై అఫీషియల్ కన్ఫర్మేషన్ వచ్చే ఛాన్స్ ఉందంట.



## స్టైలిష్ ఆటిట్యూడ్ తో నివేతా పెతురాజ్ !

మెంటల్ మదిలో మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన తమిళ్ భామ నివేతా పెతురాజ్. మొదటిచిత్రంతోనే నటిగా మార్కులు కొట్టేసిన ఈ అమ్మడు రెండో సినిమాని కూడా శ్రీవిష్ణుతోనే చేసింది. అయితే తెలుగు కంటే ముందుగానే మాతృభాష తమిళంలో హీరోయిన్ గా సక్సెస్ అయ్యింది. చిత్రలహరి మూవీతో తేజ్ కి జోడీగా నటించి సక్సెస్ అందుకుంది. త్రివిక్రమ్ అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన అల వైకుంఠపురంలో మూవీలో సెకండ్ హీరోయిన్ గా నివేతా నటించింది. అయితే ఆ మూవీ ఆశించిన స్థాయి గుర్తింపు అయితే ఈ బ్యూటీకి ఇవ్వలేదు. ఈ ఏడాది విశ్వక్ సేన్ కి జోడీగా దాస్ కా దమ్కీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకి వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకుంది. సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నివేతా కనిపించడం విశేషం. ప్రస్తుతం తమిళంలో పార్టీ అనే చిత్రంతో ప్రేక్షకులని పలకరించడానికి ఈ అమ్మడు సిద్ధం అవుతోంది. చేసిన సినిమాలు తక్కువే అయిన నివేతా కెరియర్ లో సక్సెస్ లు ఎక్కువని చెప్పొచ్చు. తెలుగులో ఆమె నటించిన సినిమాలన్నీ హిట్ టాక్ తెచ్చుకున్నవే. ఇక ఈ అమ్మడు మరీ శృతి మించి అందాల ప్రదర్శన చేయకపోయిన టెంప్టింగ్ షేపులతో కట్టిపడేస్తూ ఉంటుంది. అందుకే సోషల్ మీడియాలో నివేతా పేతురాజ్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో గ్లామర్ ఫోటోలని ఈ బ్యూటీ పంచుకుంటూ ఉంటారు. వాటికి లక్షల్లో లైక్స్ వస్తూ ఉంటాయి. తాజాగా మరోసారి అదిరిపోయే సోకులని టెంప్ట్ చేసే ఫోజులతో చూపిస్తూ కుర్రాళ్ళకి చెమటలు పట్టిస్తోంది.

## పెద్ద కాపు1 టీజర్ విడుదల



సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల మొదట్లో సాఫ్ట్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ చేశారు. 'నారప్ప'లో అద్భుతమైన టేకింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇప్పుడు సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అఖండను అందించిన ద్వారకా క్రియేషన్స్ మిర్యాల రవీందర్ రెడ్డితో కలిసి చేస్తున్న'పెద్ద కాపు 1' కోసం గేర్ మార్చారు. ఈ న్యూ ఏజ్ పొలిటికల్ డ్రామాలో విరాట్ కర్ణ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఇంతకుముందు ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసిన మేకర్స్.. ఈరోజు టీజర్‌ను విడుదల చేశారు. తన గత సినిమాలకు భిన్నంగా ఇంటెన్స్, పొలిటికల్ ఎలిమెంట్స్ తో ఆశ్చర్యపరిచారు శ్రీకాంత్ అడ్డాల. ఆంధ్రుల ఆత్మ గౌరవం గురించి విశ్వ విఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ చేసిన ప్రముఖ రాజకీయ ప్రసంగంతో టీజర్ ప్రారంభమవుతుంది. ఇద్దరు శక్తివంతమైన వ్యక్తుల ఆధిపత్యం ఉన్న గ్రామంలో ఒక సాధారణ వ్యక్తి పాలనను చేపట్టడం అనేది కథాంశం. ఈ ఇద్దరి మధ్య చావు తప్ప గ్రామస్తులకు వేరే మార్గం లేదు. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా ఇది. శ్రీకాంత్ అడ్డాల కథకథనంలో తన బ్రిలియన్స్ చూపించారు. మిర్యాల సత్యనారాయణ రెడ్డి సమర్పిస్తున్న ఈ చిత్రానికి మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. ఇండియన్ ప్రముఖ యాక్షన్ డైరెక్టర్ పీటర్ హెయిన్స్ ఫైట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. రాజు సుందరం కొరియోగ్రాఫర్. ఆగస్ట్ 18న సినిమాను విడుదల చేయనున్నట్టు నిర్మాతలు అనౌన్స్ చేశారు.

## జానీ మాస్టర్ హీరోగా 'రన్నర్'

ప్రముఖ కొరియోగ్రాఫర్, తెలుగుతో పాటు కన్నడ, తమిళ, హిందీ భాషల్లో ఎన్నో చార్ట్ బస్టర్ సాంగ్స్‌కు నృత్య రీతులు సమకూర్చిన జానీ మాస్టర్ కథానాయకుడిగా రూపొందుతోన్న సినిమా 'రన్నర్'. 'అరవింద్ 2' చిత్ర నిర్మాతలు విజయ భాస్కర్, జి. ఫణీంద్ర, ఎం. శ్రీహరి విజయ ఢమరుక ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ చౌదరి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ రోజు జానీ మాస్టర్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ వెల్లడించడంతో పాటు ఆయన ఫస్ట్ లుక్ విడుదల చేశారు. పోలీస్ నేపథ్యంలో తండ్రీ కుమారుల మధ్య అనుబంధంతో సాగే కథతో సినిమా రూపొందిస్తున్నామని చిత్ర బృందం తెలియజేసింది. 'రన్నర్' ఫస్ట్ లుక్ చూస్తే... ఖాకీ ప్యాంట్ వేసిన జానీ మాస్టర్, షర్టులో వేరియేషన్ చూపించారు. ఒకవైపు ఖాకి ఉంటే... మరోవైపు ఖద్దర్ ఉంది. ఎందుకు అలా డిజైన్ చేశారు? ఆయన ఎవరికి నమస్తే పెడుతున్నారు? అనేది ప్రస్తుతానికి సస్పెన్స్. చిత్రదర్శకుడు విజయ్ చౌదరి మాట్లాడుతూ ''మా హీరో, డ్యాన్సింగ్ స్టార్ జానీ మాస్టర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయనతో సినిమా చేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఇదొక డిఫరెంట్ థ్రిల్లర్ సినిమా'' అని చెప్పారు. చిత్ర నిర్మాతలు విజయ భాస్కర్, జి. ఫణీంద్ర, ఎం. శ్రీహరి మాట్లాడుతూ ''జానీ గారికి హ్యాపీ బర్త్డే. మా దర్శకుడు విజయ్ చౌదరి మంచి కథ రాశారు. . హైదరాబాద్ నగరంలో కొన్నాళ్ళ క్రితం జరిగిన వాస్తవ ఘటనలు, సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేస్తున్నాంఅని చెప్పారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.